నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
ఎన్టీఆర్ - కృష్ణా
శుక్రవారం 24 మే 2024 పేజీలు 8

### కృష్ణా నది తీరంలో
## అరుంధతి దేవి ,ఆది జాంబవ మహర్షి దేవాలయం

నందిగామ, మే 23, మేజర్ న్యూస్:హిందూ సాంప్రదాయం ప్రకారం వివాహం అయిన వధూవరులు అరుంధతి నక్షత్రాన్ని ఆకాశం వైపు చూపిస్తుంటారు కానీ అలా కాకుండా సాక్షాత్తు



అరుంధతి దేవి అమ్మవారిని దర్శించుకునే విధంగా మన ప్రాంతంలో అవకాశం కలిగింది ఎన్టీఆర్ జిల్లాలోని చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామం పవిత్ర కృష్ణా నది తీరంలో అరుంధతి దేవి అమ్మవారి దేవాలయము నిర్మాణం అయినది ఇటీవల ఆ గ్రామంలో వజ్రాలు వేటకు వచ్చే ప్రజలు ఈ గ్రామం నుండి గుంటూరు జిల్లాకు వెళ్ళటానికి పడవ మార్గం మరియు బలకట్టు ద్వారా రాకపోకలు కొనసాగిస్తుంటారు ఈ నేపథ్యంలో అమ్మవారి విగ్రహం ఏర్పాటు చేసి దేవాలయం నిర్మిస్తున్నారు ఈ ప్రాంతానికి వచ్చే తరువాయి 2లో..

## ఓట్ల లెక్కింపునకు పటిష్టమైన ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

మచిలీపట్నం: సాధారణ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం మార్గదర్శకాలు అనుగుణంగా ఓట్ల లెక్కింపునకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎంకే మీనా గురువారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జూన్ 4న ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ వీడియో కాన్ఫ రెన్స్ హాల్ నుండి



వీడియో కాన్ఫరెన్సు కు హాజరై జిల్లాలో ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు ఎన్నికల సంఘం సీఈఓ కు వివరించారు. సాధారణ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో మచిలీపట్నం ఎా ం్ల ఎా ం ం ట ం నియోజకవర్గం, 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు మే 13న పోలింగ్ జరిగిన నేపథ్యంలో కృష్ణ విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రంలో జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టటకు పటిష్టవంతమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గం పార్లమెంటు, అసెంబ్లీ ఓట్ల లెక్కింపునకు వేరు వేరు కౌంటింగ్ హాళ్ళ ఏర్పాటు చేసినట్లు, పార్లమెంటు, అసెంబ్లీ ప్రతి నియోజకవర్గానికి 14 చొప్పున టేబుళ్ళు, ప్రతి టేబుల్ కు కౌంటింగ్ సూపర్వైజర్ తో పాటు ఇద్దరు కౌంటింగ్ సహాయకులు, ఒక్కొక్క మైక్రో అబ్జర్వర్ లను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. వీరికి విధులు కేటాయించుటకు ఈనెల 26వ తేదీన మొదటి తరువాయి 2లో..

## కన్నుల పండుగగా నరసింహుని కళ్యాణం

జగ్గయ్యపేట, మే 23, మేజర్ న్యూస్ :మండలంలోని వేదాద్రి గ్రామములో పావన కృష్ణానది తీరమున ప్రసిద్ధ పుణ్య క్షేత్రము స్వయంభూ శ్రీ పంచనారసింహ క్షేత్రమై వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము నందు బ్రహ్మోత్సవములలో భాగంగా దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి ఇందిరాదత్తు ఆధ్వర్యములో స్వస్తిశ్రీ శ్రీ క్రోధినామ సంవత్సర వైశాఖ శుద్ధ చతుర్ధశి, పౌర్ణమి ఘడియ బుధవారం రాత్రి గం.11.00 లకు ఎదురుకోలోత్సవం, అనంతరం గం.12.00 లకు సర్వాంగ సుందరంగా అలంకరించబడిన పరిమళ పుష్పాలాకృతమై శోభిల్లు కళ్యాణ మండపం నందు శ్రీ భూనీళ రాజ్యలక్ష్మీ, చెంచు లక్ష్మీ సహిత శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవము పరాంకుశం వాసుదేవా చార్యులు యాజ్ఞికములో, దేవస్థాన అర్చకులుచే అంగరంగ వైభవముగా జరుపబడినది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారి కళ్యాణము తిలకించారు. కళ్యాణం అనంతరం తెల్లవారుజామున స్వామి వారికి గజవాహన సేవ నిర్వహించినారు. శ్రీ స్వామి వారి కళ్యాణ కార్యక్రమములో దేవదాయ శాఖ, సహాయ కమీషనర్ కె. శాంతి, కెసిపి నుండి శ్రీనివాస్, రామ్ ప్రసాద్ పాల్గొన్నారు.శ్రీ స్వామి వారి కళ్యాణము వీక్షించుటకు విచ్చేయు భక్తులందరికి శ్రీ బాల త్రిపుర సుందరి అమ్మవారి ట్రస్టు మరియు కె.సి.పి. లిమిటెడ్, ముక్త్యాల వారి సౌజన్యముతో ఉదయం అల్పాహారం, మద్యాహ్నం మహాజన అన్నదానము, దేవస్థానము మొత్తము విద్యుద్దీపాలంకరణ, శ్రీ స్వామి వారి కళ్యాణ మండపం పచ్చి పూలతో అలంకరణ చేసియున్నారు. శ్రీ స్వామి వారికి, అమ్మవార్లకు దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి ఇందిరాదత్తు పట్టు వస్త్రములు, ముత్యాల తలంబ్రాలు, పూలు, పూల దండలు, కళ్యాణ పూజ సామాగ్రి సమర్పించారు.శ్రీ స్వామి వారి కళ్యాణమును వీక్షించుటకు విచ్చేసిన భక్తులందరికి ఎటువంటి అసౌకర్యము ఇబ్బంది కలుగకుండ దేవస్థానము తరుపున బయోటాయిలెట్స్ ఏర్పాట్లు అలాగే దుస్తులు మార్చుకొనుటకు అదనపు గదుల ఏర్పాటు, పారిశుద్యం కొరకు అదనపు పని వారిని నియమించుట, వాహనములు పెట్టుకొనుటకు దేవస్థాన ఆర్చి గేటు దగ్గర ఆగ్రోపవర్ ప్లాంట్ స్థలము శుభ్రపరచి స్థలము ఏర్పరుచుట, కృష్ణానదిలో



పుణ్యస్నానములు ఆచరించు యాత్రికులకు భద్రత దృష్ట్యా పడవలు, గజ ఈతగాళ్ళు, నదిలో ఐరన్ మేష్, జల్లు స్నానములకు ఏర్పాటు, మజ్జిగ ప్యాకెట్స్, మంచినీళ్ళు బాటిల్స్ వంటి సకల సదుపాయాలు అందించడం జరిగినది '4' రోజులు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు దేవస్థాన కార్యనిర్వాహణాధికారిణి శిరపరపు హేమలత దేవి తెలియజేసారు.

**నరసింహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన విమలా భాను**

జగ్గయ్యపేట, మే, 23, మేజర్ న్యూస్: మండలం తరువాయి 2లో..

## మాతా, శిశు మరణాల పూర్తిస్థాయి నియంత్రణపై దృష్టిపెట్టండి

**-గత మరణాల సమగ్ర విశ్లేషణతో ప్రణాళికలు రూపొందించి, అమలుచేయండి**

**-వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ ఎస్.డిల్లీరావు**

విజయవాడ, మే 23, మేజర్ న్యూస్:జిల్లాలో మాతా, శిశు మరణాలు సంభవించకుండా కృషిచేయాలని, అదేవిధంగా గత మరణాలను సమగ్రంగా విశ్లేషించి పూర్తిస్థాయిలో నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికను






అమలుచేయాలని కలెక్టర్ ఎస్.డిల్లీ రావు. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో కలెక్టర్ డిల్లీరావు జిల్లాలో చోటుచేసుకున్న మాతా, శిశుమరణాలపై వైద్య, ఆరోగ్యశాఖ జిల్లాస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు.డిసెంబర్ 23 నుండి ఏప్రిల్ 24 వరకు జిల్లాలో జరిగిన మాతృ శిశు మరణాలకు సంబంధించిన నివేదికలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు నమోద్కెన మాతా, శిశు మరణాలకు కారణాలను విశ్లేషించి, ఇటువంటి మరణాలు సంభవించకుండా భవిష్యత్తు కార్యాచరణను సిద్ధం చేసి, అమలుచేసుకోవాలన్నారు. ప్రతి మరణంపైనా సంస్థాగత, డీఎంహెచ్వో, జిల్లాస్థాయిలో సమగ్ర విశ్లేషణ, తద్వారా రూపొందించిన ప్రణాళికలతో మరణాలను శతశాతం నివారించేందుకు వీలవుతుందన్నారు. ప్రతి మరణాన్ని శాస్త్రీయ దృక్పథంతో విశ్లేషించాలని, అదేవిధంగా పోషకాహార లోపాలు, జన్యు లోపాలు, సామాజిక కారణాలు, అవగాహన లోపాలు తదితర కారణాలను విశేషించుకోవడం ద్వారా మాతా శిశు మరణాలను ఘననీయంగా తగ్గించవచ్చునన్నారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి అవసరమైన అన్ని వైద్య పరీక్షలు చేయించుకునేలా గ్రామ స్థాయిలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలని సూచించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది తరచు గర్భిణీల ఇళ్లను సందర్శించి రక్తహీనత సమస్య ఏర్పడకుండా పౌష్టికాహారం తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. మాతా, శిశు సంరక్షణకు ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకునేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడంలో నిర్లక్ష్యం చూపకుండా చూడాలన్నారు. రిజిస్ట్రేషన్ దగ్గరి నుంచి గర్భిణీల ఆరోగ్యం వివరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేయాలని, ముప్పు అధికంగా (హైరిస్క్) ఉన్నవారి పట్ల వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మాతా, శిశు మరణాల నియంత్రణకు ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలు, విధానాల అమల్లో నిర్లక్ష్యం వహించకూడదని కలెక్టర్ డిల్లీరావు వైద్య ఆరోగ్య శాఖాధికారులకు సూచించారు.సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. యం సుహాసిని, డి.సి.హెచ్.ఎస్ డా.బి.సి.కె నాయక్, ఐసిడిఎస్ ప్రాజెక్టు డ్కెరెక్టర్ జి. ఉమాదేవి, జిల్లా ఇమ్యున్కెజేషన్ అధికారి డా. అమృత, డిప్యూటీ డియంహెచ్ఓ డా.ఇందుమతి, టి.బి వైద్యాధికారి డా.పద్మావతి, డిస్టిక్ట్ పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ డా. లిడియా, సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పర్యవేక్షకులు, ఏ.ఎన్.ఎమ్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది

**-టిడిపి ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)**

**-దరిశి వాసు పుట్టినరోజు వేడుకలు**

**-ముఖ్య అతిథులుగా హాజరైన కేశినేని చిన్ని, గద్దె రామ్మోహన్**

విజయవాడ,మేజర్ న్యూస్ : వ్యాపారస్తులు ఆనందంగా వుంటేనే రాష్ట్రం బాగుంటుందని టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు.గురువారం దుర్గాపురం సి కన్వేన్షన్ ఫంక్షన్ లో జరిగిన శ్రీశైలం ఆర్యవైశ్య సత్ర సముదాయం అదనపు ప్రధాన కార్యదర్శి దరిశి వాసు పుట్టిన రోజు వేడుకల్లో కేశినేని శివనాథ్, టిడిపి తూర్పు నియోజకర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామ్మోహన్ తో కలిసి పాల్గొన్నారు. ముందుగా దరిశి వాసుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దరిశి వాసు పార్టీ కోసం ఎంతో కష్టపడ్డారని కొనియాడారు. ఉన్నత పదవులు అలకరించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు పెనుగొండ సుబ్బారాయుడు, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ వైస్ ప్రెసిడెంట్ తుమ్మలపెంట శ్రీనివాస్, మాజీ కార్పోరేటర్ నరసింహచౌదరి, సోషల్ డమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు మాదిగాని గురున్నాథం, తెలుగుదేశం నాయకులు డాక్టర్ సంకె విశ్వనాథం, అబీబ్ హుస్సెన్, గుంట్ల మోహనరావులతో పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.



## లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు

నందిగామ , మే 23, మేజర్ న్యూస్ :మండలం లోని మాగల్లు గ్రామంలో శ్రీ వైకుంఠ నారాయణ క్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు



ఉత్సవాల్లో భాగంగా గురువారం ఏ ఎస్ ఎం సి సేవాసమితి సభ్యులు పర్యవేక్షణలో ఆలయ అర్చక స్వాములు అంగర రాంబాబు ఆచార్యుల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామికి విశేష అర్చనలు, శ్రీ చెంచులక్ష్మి రాజ్యలక్ష్మి సమేత నారా శివ స్వామి దివ్య కళ్యాణం కన్నుల పండుగ జరిగింది, సచ్చివరం పల్లగిరి గుట్టపై వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారికి విశేషాలు అర్చనలు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి సామూహిక వ్రత పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆయా ఆలయాల వద్ద పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు.

## పలు కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

చందర్లపాడు, మే 23, మేజర్ న్యూస్: మండలంలోని కొడవటికల్లు గ్రామంలో వేజేనేటి నాగేశ్వరరావు మృతి చెందడంతో గురువారం ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్



రావు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులు అనంతరం చందర్లపాడు మండలంలోని ఉస్తేపల్లి గ్రామంలో అరిగెల. శ్రీను (లస్కర్) నిన్న మృతి చెందడంతో.. గురువారం వారి నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### వివాహ సందర్భంగా

## 25,000/- నగదు, నూతన వస్త్రాలు బహుకరణ

విజయవాడ రూరల్ ,మే23,మేజర్ న్యూస్:గన్నవరం నియోజకవర్గం, విజయవాడ రూరల్ మండలం పి.నైనవరం గ్రామానికి చెందిన షేక్. అన్వర్, షేక్.హసీనా చిన్న కుమార్తె షేక్. రిజ్వానా వివాహము సందర్భంగా గన్నవరం



ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఆదేశాల మేరకు 25000/- నగదు, నూతన వస్త్రాలు కార్యాలయ ఇంచార్జ్ మేచినేని బాబు అందించారు. ఈ కార్యక్రమంలో ఓలుపల్లి మోహనరంగా, కరిముల్లా, బి వి.నరసింహరెడ్డి, బాపట్ల అనిల్, జి.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్‌పై అవగాహన సదస్సు

మచిలీపట్నం : 4వ తేదీన జరగబోయే ఎన్నికల కౌంటింగ్ నకు గురువారం ఆర్‌డిఓ కార్యాలయంలో కౌంటింగ్ రోజు పాటించవలసిన నియమని భందనల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షులు షేక్ సలార్ దాదా, టీడీపీ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మతీన్, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



(మొదటిపేజీ తరువాయి)

## కన్నుల పండుగగా నరసింహుని కళ్యాణం

లోని వేదాద్రి గ్రామం నందు వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీనర



సింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను సతీమణి సామినేని విమలభాను పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఓట్ల లెక్కింపునకు పటిష్టమైన ఏర్పాట్లు

ర్యాండమైజేషన్, జూన్ 3 తేదీన రెండవ ర్యాండమైజేషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయా నియోజకవర్గాల్లో పోలైన ఓట్ల సంఖ్యను బట్టి 15 నుండి 22 రౌండ్ల వరకు ఫలితాలు ప్రకటించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ కె చంద్రశేఖర రావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సమన్వయ అధికారి దుర్గా కిషోర్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## అరుంధతి దేవి, ఆది జాంబవ మహర్షి దేవాలయం

వారంతా అమ్మవారిని దర్శించుకుని వెళ్తున్నారు ఇటీవల కొత్తగా పెళ్ల యిన వారు కూడా అరుంధతి దేవి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసి వెళ్ళటం గమనార్హం దేవాలయం పూర్వపుగానే ఆలయ అర్చకులతో ప్రతిరోజు ధూప దీప నైవేద్యములు కూడా ఉంటాయని నివాహకులు తెలియజే స్తున్నారు. ఈ దేవాలయాన్ని అరుంధతి ఆదిజాంబవ హిందూ ధర్మ పీఠం వారు నిర్మించినట్లు తెలియజేశారు.

# వృద్ధుడిని అక్కున చేర్చుకున్న వెలుగు ఫౌండేషన్

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : అయినవాళ్లు లేక అనాధగా జీవన పోరాటం చేస్తున్న వయో వృద్ధుడిని మచిలీపట్నంకు చెందిన వెలుగు ఫౌండేషన్ వ్యవస్థాపకులు చందమామ బాబు అక్కున చేర్చుకున్నారు. స్థానిక మచిలీపట్నం గొడుగుపేటకు చెందిన వంక వెంకటస్వామి ఆరు పదుల వయసులో అయినవాళ్లకు దూరంగా ఉంటూ ప్రతి నెల వచ్చే 3వేలు వృద్ధాప్య పెన్షన్ తో జీవన పోరాటం చేస్తున్నారు. ఉండటానికి ఇల్లు కూడా లేకపోవటంతో రోడ్డు పక్కనే ఉంటూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతి నెల వచ్చే 3 వేలు పెన్షన్ ని కూడా ఆకతాయిలు ఆ వృద్ధుడి నుంచి కాజేస్తుండటంతో రెండు పూటలా కడుపు నిండా తినలేని దయనీయ స్థితిని ఎదుర్కొంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న వెలుగు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చందమామ బాబు ఆ వృద్ధుడిని అక్కున చేర్చుకున్నారు. సామాజిక బాధ్యతతో ప్రభుత్వ వృద్ధుల, వికలాంగుల శాఖ అధికారులతో మాట్లాడి ఆ వృద్ధుడిని ఈడేపల్లిలోని ప్రభుత్వ వృద్ధ, వికలాంగుల ఆశ్రమంలో చేర్పించారు. ఈ సందర్భంగా శరణాలయం ఇంచార్జ్ స్టాఫ్ నర్స్ అయినా జే. లక్ష్మీదుర్గ ఆ వృద్ధుడికి ఆరోగ్య పరీక్షలు చేయించారు.



# ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి వార్ల కళ్యాణం


కంచికచర్ల మే 23 మేజర్ న్యూస్:శ్రీ నరసింహ స్వామి వారి జయంతిని పురస్కరించుకొని కంచి కచర్లలో వేంచేసియున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. స్థానిక శ్రీ సీతారామాంజ నేయ స్వామి వారి ఆలయం ఇటీవల పూర్తి రాతి



కట్టడంతో పునర్నిర్మాణం పూర్తి చేసుకున్న సంగతి విదితమే. రామాలయంలో శ్రీ రాజ్యలక్ష్మి దేవి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్లకు కూడా ప్రత్యేక ఆలయం నిర్మించారు. ఆలయంలో కంచికచర్లకు చెందిన ప్రముఖ లారీ యజమాని నంబూరు పెదబాబు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి విగ్రహం ఏర్పాటు చేయించారు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి స్వామి వారి జయంతిని పురస్కరించుకొని నంబూరు పెదబాబు, అంజని దంపతుల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం అత్యంత శోభాయమానంగా నిర్వహిం చారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య, మంగళ వాయిద్యాల ఘోషలో, భక్తజనుల జయ జయ ధ్వానాల నడుమ స్వామి వారి కళ్యాణాన్ని ఆలయ పూజారి తారం బాబు ఘనంగా నిర్వహించారు. ఆద్యంతం స్వామి వారి జయ జయ ధ్వానాలు మిన్నంటాయి. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారి కళ్యాణాన్ని కనులారా తిలకించారు.

**ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హార్షిక కళ్యాణం**

కంచికచర్లలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి శాంతి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. ఆలయ పూజారులు పార్థసారథి వెంకట కృష్ణమాచార్యులు, సంపత్ జానకి రామ్ ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు భక్తులు పెద్ద ఎత్తున స్వామివారి కళ్యాణంలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం స్వామివార్లను అందంగా అలంకరించిన ట్రాక్టర్ పై ఉంచి కంచికచర్ల పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు స్వామి వారికి ఎదురేగి పూలు పండ్లు నైవేద్యాలు సమర్పించారు.



# వెయ్యి మందికి ఉచిత చెరుకు రసం పంపిణీ

నందిగామ, మే 23, మేజర్ న్యూస్:సత్య దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో ఉచితంగా1000 మందికి చెరుకు రసం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రామిరెడ్డిపల్లి భవిత ఫెర్టిలైజర్ అధినేత బొద్దులూరి నరసింహారావు కుమార్తె భవిత 20 రోజుల క్రితం నందిగామ వచ్చి ఒకరోజు మజ్జిగ తాగి 20 రోజుల్లో తన పుట్టినరోజు ఉంది మా నాన్న బట్టలు కొనుక్కోమని డబ్బులు ఇచ్చాడు ఆ డబ్బులతో బట్టలు కొనుక్కోకుండా మీ చలివేంద్రం వద్ద చెరుకు రసం పొయ్యండి అంకుల్ బాటసారులకు అని భవిత చెప్పింది అదేవిధంగా ఈరోజు భవిత పుట్టినరోజు సందర్భంగా దాతలకు వెయ్యి మందికి ఉచిత చెరుకు రసం పంపిణీ కార్యక్రమం జరిగింది నిర్వాహకులు కోటి సూర్యం మాట్లాడుతూ భవితను అభినందించారు.తర్వాత చెరుకు రసం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బాటసారులకు ఆనందంగా అందరూ చెరుకు రసం తాగారు దాతలను బాటసారులు అభినందించారు సత్య దివ్యాంగుల సేవ సమితి ఆధ్వర్యంలో ఇంత మంచి కార్యక్రమం జరగడం ఆనందంగా ఉంది అని నిర్వాహకులు రామిరెడ్డి కోటి సూర్యం తెలియజేశారు.



# జూన్ 4న ఓట్ల లెక్కింపునకు అన్ని విధాల సన్నద్ధం

**–ఈసిఐ నిబంధనల ప్రకారం ఏర్పాట్లు**

**–జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు**

విజయవాడ, మే 23, మేజర్ న్యూస్:ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటిస్తూ ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధం చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డిల్లీరావు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు.సాధారణ ఎన్నికలలో భాగంగా కౌంటింగ్ కేంద్రాలలో చేపట్టవలసిన ఏర్పాట్లపై సచివాలయం నుండి గురువారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలోని క్యాంప్ కార్యాలయంలోని వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జూన్ 4వ తేదీన చేపట్టనున్న ఓట్ల లెక్కింపుకు అన్ని విధాల సన్నద్ధంగా ఉన్నామని, ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇప్పటికే స్టాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రతతో కట్టుదిట్టంగా సిసి కెమెరాల నిఘాతో నిరంతరం అప్రమత్తంగా ఉన్నామన్నారు. కౌంటింగ్ కేంద్రాలు స్టాంగ్ రూములు ఉన్న నోవా, నిమ్రా ఇంజనీరింగ్ కళాశాలల వద్ద ఒక కంపెనీ సెంట్రల్ రిజర్వుడ్ పోలీస్ ఫోర్స్, 156 మంది స్పెషల్ ఆర్మడ్ పోలీస్ ఫోర్స్, 477 మంది సివిల్ పోలీస్ ఫోర్స్‌తో పాటు 149 సిసి కెమెరాలను మానిటరింగ్ రూమ్‌కు అనుసందానం



చేసి రోజు వారి నిరంతర పర్యవేక్షణతో భద్రత కల్పించామన్నారు. ఓట్ల లెక్కింపుకు సంబంధించి ఎప్పటికప్పుడు సమచారం అందించేందుకు వీలుగా మీడియా సెంటర్‌తో పాటు, అభ్యర్థులు, ఏజెంట్లకు తెలిపే విధంగా పబ్లిక్ కమ్యూనికేషన్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కౌంటింగ్ కేంద్రాలలో బ్యారీ కేడిరగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాల పోస్టల్ బ్యాలెట్, ఈవియంల కౌంటింగ్‌నకు అడిషనల్ ఏఆర్‌వోలు, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందన్నారు. ఈనెల 27వ తేదీన ఓట్ల లెక్కింపు పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాటు చేశామన్నారు. నోవా, నిమ్రా కళాశాలలో జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన పార్లమెంట్, అసెంబ్లీ ఓట్ల లెక్కింపుకు కౌంటింగ్ హాల్స్‌లో పార్లమెంట్, అసెంబ్లీకి ఒక్కొక్కదానికి 14 టెబుల్స్ చొప్పున ఏర్పాటు చేసున్నామన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ప్రత్యేకంగా టెబుల్స్ ఏర్పాటు చేసి కౌంటింగ్ ప్రక్రియ పూర్తికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎన్నికల నిబంధనలను పాటిస్తూ సజావుగా, సక్రమంగా, ప్రశాతంగా నిర్వహించేందుకు అన్ని విధాల సన్నద్ధంగా ఉంటూ పకడ్బందిగా ఏర్పాట్లు చేపడుతున్నామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డిల్లీరావు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు.కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్, మైలవరం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి డా. పి. సంపత్ కుమార్, డిఆర్‌వో వి. శ్రీనివాసరావు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, డిఆర్‌డిఏ పిడి కె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ‘బ్రహ్మపురం’ కి 90 ఏళ్లు

పెడన ,మేజర్ న్యూస్: పెడన పట్టణంలోనే ప్రసిద్ధిగాంచిన పేట బ్రహ్మపురం ఆ పేటకు బ్రహ్మపురం అని నామకరణం చేసి నీటికి 90 సంవత్సరాలు పూర్తయ్యాయని, ఆనాడు బీరక మల్లికార్జునుడు అనే వ్యక్తి బ్రహ్మపురంలో బ్రహ్మంగారి విగ్రహాన్ని శ్రీ భావ నామ సంవత్సర వైశాఖ శుద్ధ దశమి గురువారం 24-05-1934 న ప్రతిష్టించి ప్రత్యేక యంత్రాలు కూడా స్థాపించి ఆ యంత్రాలపై బ్రహ్మంగారి విగ్రహాన్ని ప్రతిష్టించారని స్థానికులు చెబుతున్నారు. బ్రహ్మపురం అనే నామకరణం చేసిన నాటి నుండి ఆ పేట అంతా సిరిసంపదలతో వెల్లువిరుస్తుందని అక్కడ స్థానికులు వాపోతున్నారు. ప్రపంచ కాలజ్ఞానాన్ని రచించిన వీరబ్రహ్మేంద్రస్వామి వారి నామకరణం ఆ పేటకు పెట్టడంతో వారు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు 90 సంవత్సరాలు గడిచిన నీటి వరకు ఆ విగ్రహ ప్రతిష్టాపకులు బీరక మల్లికార్జునని నేటికీ తలుచుకుంటూనే ఉన్నారు.. రాజకీయాలకే కాకుండా అమ్మవారి జాతర మహోత్సవాలలో నిర్వహించడంలో కూడా ఆ ప్రాంతం



ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుందని ప్రముఖులు చెబుతున్నారు . ఆనాటి విగ్రహ ప్రతిష్టాపకులు బీరక మల్లి కార్జునుడు వంశీకులు ఆయన మనవలు మల్లి కార్జునుడు సుమలత దంపతులచే తెల్లవారు జామునండి బ్రహ్మంగారి విగ్రహానికి ప్రత్యేక పూజారి కార్యక్రమాలు నిర్వహించి సుమారు 3000 మందికి భారీ అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బ్రహ్మంగారి భక్త బృందం సభ్యులు ఈ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

# కేశినేని చిన్నిని కలిసిన తెదేపా శ్రేణులు

నందిగామ, మే 23,మేజర్ న్యూస్: నియోజకవర్గానికి చెందిన పలువురు టిడిపి నాయకులు గురునానక్ కాలనీలో గల ఎన్టీఆర్ భవన్లో ఉమ్మడి కూటమి పార్లమెంటు టిడిపి అభ్యర్థి కేశినేని శివనాద్ చిన్నిని మర్యాదపూర్వకంగా



కలిశారు. ఈ సందర్భంగా చిన్ని మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో కూటమి అభ్యర్థులు గెలుస్తున్నారని తెలిపారు. అనంతరం స్థానిక రాజకీయ విషయాలను చర్చించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కంసాని సత్యవతి, టిడిపి నాయకులు ఏపూరి నాగేశ్వరరావు, మహంకాళి కోటి, అనుములు సురేష్, నాగ శ్రీను, తోటకూర సూర్య నారాయణ, కంసాని దుర్గ భవాని తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ప్రకృతి వ్యవసాయం పట్ల అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ డికే బాలాజీ**

మచిలీపట్నం : పాఠశాలల్లో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు ద్వారా విద్యార్థి దశ నుండి ప్రకృతి వ్యవసాయం పట్ల అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డికే బాలాజీ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ గురువారం కలెక్టరేట్లో



విద్యాశాఖ అనుబంధ శాఖల అధికారులు, ఉద్యాన, ప్రకృతి వ్యవసాయ విభాగం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయంలో రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహిస్తున్న రీతిలో ప్రకృతి వ్యవసాయం పట్ల విద్యార్థి దశ నుండి అవగాహన కల్పించినట్లయితే భవిష్యత్తులో భావితరాలు ప్రకృతి, సేంద్రియ వ్యవసాయం చేపట్టి న్యూట్రిషన్ పోషక విలువలు కలిగిన ఆహారం సమాజానికి అందించవచ్చన్నారు. ఈ లక్ష్యంతో పాఠశాల విద్య సంబంధిత శాఖలు, ప్రకృతి వ్యవసాయం, ఉధ్యాన శాఖల సంయుక్త సహకారంతో పాఠశాలల్లో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటుకు పాఠశాలలను ప్రోత్సహించే విధంగా కార్యాచరణ రూపొందించాలన్నారు. ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో జిల్లాలో 119 ఆర్బీకేల పరిధిలో గల పాఠశాలల్లో రిసోర్స్ పర్సన్స్ ద్వారా న్యూట్రి గార్డెన్స్ పట్ల తగిన తర్ఫీదు ఇవ్వాలని, ఇందుకోసం ప్రహరీ గోడ గల పాఠశాలల జాబితా సిద్ధంచేయాలని, ఈ కార్యక్రమానికి డిఈఓ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారన్నారు. ఉద్యాన శాఖ అధికారులు అవసరమైన విత్తనాలు సరఫరా చేయాలన్నారు. జూన్ 12న పాఠశాలలు తెరిచే నాటికి ఈ కార్యక్రమానికి ఒక రూపు తేవాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డి ఈ ఓ తాహెరా సుల్తానా, జిల్లా ఉద్యాన శాఖ అధికారి జే.జ్యోతి, నాచురల్ ఫార్మింగ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పార్థసారథి, సూక్ష్మ సేద్య ప్రాజెక్టు అధికారి విజయలక్ష్మి, జిల్లా వయోజన విద్యాశాఖ డిడి తదితరులు పాల్గొన్నారు.

# పాగోలు బుద్ధవిహార్ లో బుద్ధజయంతి

చల్లపల్లిమేజర్ న్యూస్, మే 23 : బుద్ధ జయంతిని పాగోలు బుద్ధవిహార్లో గురువారం నిర్వహించారు. బుద్ధిస్ట్ చోడాబత్తిన ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్టీఆర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్



జి.మదుసూధనరావు, ఉపాధ్యాయులు పాల్గొని బుద్ధుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు, ప్రార్ధనలు చేశారు. బుద్ధుని బోధనలు, బౌద్ధ ఉపాసన తదితర అంశాలను ఆదినారాయణ తెలియచేశారు. బుద్ధుని 2568వ జయంతి సందర్భంగా ఆదినారాయణ పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఎన్టీఆర్ మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు ప్రిన్సిపాల్ మదుసూధనరావును సన్మానించారు.

### దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు

# సమగ్ర శిక్ష పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**సమగ్ర శిక్ష కృష్ణ జిల్లా సహిత విద్య సమన్వయకర్త కె.ఏడుకొండలు.**

పెడన ,మేజర్ న్యూస్‌బీ దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు సమగ్ర శిక్ష ద్వారా లభించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలి అని సమగ్ర శిక్ష కృష్ణ జిల్లా సహిత విద్య సమన్వయకర్త కె.ఏడుకొండలు కోరారు. ఈ మేరకు సమగ్ర శిక్ష, ఆంధ్రప్రదేశ్ వారి ఉత్తర్వుల మేరకు సహిత విద్యా రిసోర్స్ పర్సన్లు (భవిత కేంద్రం లోని ఐ.ఈ. ఆర్.పి ) 0 నుండి 18 సం ల దివ్యాంగ విద్యార్థులు ( ప్రత్యేక అవసరాలు గల పిల్లల) గుర్తింపు మరియు నమోదు సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నారు . ఈ సందర్భంగా సర్వే పర్యవేక్షణలో భాగంగా సోమవారం పెడన లో ఐ.ఈ ఆర్పీ.ల సర్వే ను పరిశీలించి ఆయన మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ క్యాంపులు, హోమ్ బేస్డ్ విద్య, డిజిటల్ విద్య లో భాగంగా ట్యాబ్ ల పంపిణీ, ఉచిత ఉపకరణాల పంపిణీ, వివిధ రకాల అలవెన్సులు, మొదలైనవి రాయితీలు అందిస్తున్నామని తల్లిదండ్రులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతేగాక 3 సం ల నుండి 18 సం ల లోపు ప్రతి విద్యార్థి అంగన్వాడీ, పాఠశాలలో లేదా కళాశాలలో నమోదు అయి ఉండాలని అన్నారు. జూన్ 9 వరకు ఈ సర్వే జరగనున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ.ఈ.ఆర్పిలు కె . నవీన్, ఎన్. శ్రీ రమ్య , అంగన్వాడీ కార్యకర్త లు పాల్గొన్నారు.



# అల్లర్లు సృష్టించి శాంతి భద్రతలకు విఘాతం కల్గించే జన సమూహాలను నియంత్రించే లక్ష్యంగా మాక్ డ్రిల్

**– జిల్లా ఎస్పీ**

**–కోనేరు సెంటర్లో పోలీస్ సిబ్బందిచే మాక్ డ్రిల్ నిర్వహించిన జిల్లా పోలీస్ యంత్రాంగం**

మచిలీపట్నం : గురువారం కోనేరు సెంటర్లో పోలీస్ సిబ్బందిచే జిల్లా పోలీస్ యంత్రాంగం మాక్ డ్రిల్ నిర్వహించారు. పోలింగ్ అనంతరం జరగనున్న కౌంటింగ్ నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ఎక్కడా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, హింసాత్మక చర్యలు చోటు చేసుకున్నా, అసాంఘిక




శక్తులు,అల్లరి మూకలు విధ్వంసానికి పాల్పడుతున్న సందర్భాల్లో, శాంతి భద్రతలకు విఘాతం వాటిల్లకుండా సమయస్ఫూర్తితో స్పందించి, జన సమూహాలను నియంత్రించి పరిరక్షించటమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆదేశాల మేరకు ఆర్మడ్ రిజర్వు పోలీస్ సిబ్బంది కోనేరు సెంటర్ సర్కిల్ నందు"మాబ్ ఆపరేషన్"మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి వెంకటేశ్వరరావు, ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్విడి ప్రసాద్ ప్రత్యక్ష పర్యవేక్షణ చేయగా, ఈ మాక్ డ్రిల్ జనసమూహానికి ఎస్ బి సీఐ జేవీ రమణ అధ్యక్షత వహించారు. ఒకవైపు నిరసనకారులు ప్లకార్డులు చేతపట్టి, అల్లరి మూకలు మరోవైపు. వారిని ఎదుర్కొనేందుకు సిద్ధమైన పోలీసులు జన సమూహాలను కంట్రోల్ చేయుటకు మైక్ ద్వారా మొదటగా వార్నింగ్ ఇవ్వడం, అది వినకపోతే మెజిస్ట్రేట్ అనుమతితో భాష్ప వాయువు ప్రయోగించుట, లాఠీ చేతపట్టి చార్జ్ చేపట్టుట, అంతకి పరిస్థితి అదుపులోనికి రానిపక్షంలో ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్



వారితో వాటర్ కెనాన్ వారిపై ప్రయోగించుట, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్,



అయినప్పటికి పరిస్థితి అదుపులోకి రాక పోతే ఫైరింగ్ చేయుట, ఫైరింగ్ లో గాయపడిన వారిని అంబులెన్స్ సహాయంతో వైద్య చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించడం వంటివి డెమో ద్వారా ప్రజలందరికీ పూర్తిగా అర్థమయ్యేలా ఎండని సైతం లెక్కచేయకుండా ప్రదర్శించారు. శాంతిభద్రతలకు విఘాతం




కల్గిస్తూ విధ్వంసానికి ప్రయత్నించే అల్లరిమూకలను అణచి వేసేందుకు, జన సమూహాలను నిలువరించుటకు, అత్యవసర సమయంలో పరిస్థితిని అదుపులోకి తీసుకొని వచ్చేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, అల్లర్లు, గొడవలు సృష్టించే వ్యక్తుల పట్ల చట్టప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందని పోలీసులు హెచ్చరించారు. ప్రజలందరి సహకారంతో ఎన్నికల ప్రక్రియ అంతా సజావుగా ముగిసిందని, జరగనున్న కౌంటింగ్ ప్రక్రియ కూడా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా ప్రజలందరూ సహకారం అందిస్తారని ఆశిస్తున్నామని, ఎవరైనా చట్టాన్ని చేతిలోకి తీసుకొని విద్రోహర చర్యలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలియజేశారు.

## హజరత్ సయ్యద్ మీరాహుస్సేనిషా ఖాదరి రహమతుల్లా ఉర్సు ఉత్సవాలు

నందిగామ, మే 23, మేజర్ న్యూస్: పట్టణంలోని పెద్ద మసీదు నందు ఉన్న హజరత్ సయ్యద్ మీరాహుస్సేనిషా ఖాదరి రహమతుల్లా అలై వారి 268వ ఉర్సు ఉత్సవాలు,గంధం ఊరేగింపు అత్యంత పవిత్రంగా భక్తి శ్రద్దలతో ఈనెల 25 శనివారం జరుగుతున్నాయి.ఈ ఉత్సవాలకు అనేక ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున ముజవర్లు,భక్తులు పాల్గొంటారని దర్గా ముజవర్ షేక్ పాషా తెలిపారు.25వ తేది శనివారం సాయంత్రం 4గంటలకు గంధం,ఉర్సు ఉరేగింపు



పట్టణంలోని అర్టీసి బస్టాండ్ ఎదురుగా గల డ్రైవర్ గౌసుల్లా గారి ఇంటి వద్ద నుండి సన్నాయి మేళములు,భారీ లైటింగ్ తో గంధం ఊరేగింపు బయలుదేరును.26-05-2024 వ తేది ఆదివారం సాయంత్రం 6:30ని లకు అత్యంత భక్తి శ్రద్దలతో దీపారాధన జరుగును.ఈ కార్యక్రమం గత 268 సంవత్సరాలుగా తమ పూర్వకులు,అనంతరం తాము నిర్వహిస్తున్నట్లు దర్గా ముజవర్ షేక్ పాషా తెలియజేశారు.ఈ కార్యక్రమం ఘనంగా జరిగేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.దర్గా ను ఉత్సవ ఏర్పాట్లను నిర్వహకులు కరీముల్లా,ఖాజామొహీద్దీన్,హనీఫ్,మహబుబ్ జానీ,జిలాని,జానీ,తదితరులు పర్యవేక్షిస్తున్నారు.కావునా భక్తులు పెద్ద ఎత్తు పాల్గోని ఉర్సు,గంధం ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వహకులు దర్గా ముజవర్ షేక్ పాషా కోరారు.

## డీ.ఈ.డీ స్పెషల్ ఎడ్యుకేషన్ లో

# ఉపాధ్యాయ ట్రైనింగ్ కు విద్యార్థుల నుండి దరఖాస్తులకు ఆహ్వానం

గన్నవరం, మే 23,మేజర్న్యూస్: 2024-25 విద్యా సంవత్సరానికి స్పెషల్ డీఈడీ టీచర్ శిక్షణ ట్రైనింగ్( ఐడీడీ) కోర్సుకు ఎటువంటి ఎంట్రన్స్ లేకుండా ప్రత్యేక ఉపాధ్యాయ శిక్షణ ట్రైనింగ్ కు విద్యార్థుల నుండి దరఖాస్తులకు ఆహ్వానం పల్కుతున్నట్లు కృష్ణా జిల్లా గన్నవరంలో ఉన్న హెల్పింగ్ హ్యాండ్స్ డీ.ఈ.డీ స్పెషల్ టిచర్ ట్రైనింగ్ కాలేజి సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ అన్నారు. గురువారం హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ కార్యాలయంలో రజిత వెంకట్ మాట్లాడుతూ ప్రత్యేక విద్యలో డీ.ఈ.డీ చదివితే చిన్న వయసులోనే ఉన్నతమైన భవిష్యత్తు ఉంటుందని, స్పెషల్ డీ.ఈ.డీ ట్రైనింగ్ కొరకు



ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసేవారు అర్హులని ఒసి అభ్యర్థులకు 50 శాతం బిసి, ఎస్సి, ఇ.డబ్ల్యూ.సి, ఎస్టి, దివ్యాంగ అభ్యర్థలకు 45 శాతం ఇంటర్మీడియట్ లో వచ్చిన వారు అర్హులని రజిత వెంకట్ తెలిపారు. సాధారణ బి.యిడి చేసిన వారు స్పెషల్ ఎడ్యుకేషన్ డీ.ఈ.డీ చేస్తే స్పెషల్ బి.ఈ.డీ తో సమానమని, మా కాలేజికి (రిహేబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా )భారత ప్రభుత్వ సామాజిక, న్యాయ, సాధికారిత మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీ వారిచే గుర్తింపు కలదని రజిత అన్నారు. ఈ కోర్సు కోసం డైరెక్ట్ గా కాలేజి లో దరఖాస్తు చేసుకోవాలని రజిత వెంకట్ తెలిపారు. విద్యార్థులకు మెరిట్ ప్రకారం సీట్లు కేటాయింపు చెయ్యడం జరుగుతుందని,ప్రత్యేక విద్యలో డీఈడీ విద్యార్థులకు చేసిన వారికి ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా, ప్రత్యేక ఉపాధ్యాయులుగా, సమగ్ర శిక్షా అభియాన్ లో ఐ.ఈ.ఆర్.టి లు గా, కేంద్రీయ విద్యాలయాల్లో,స్వచ్ఛంద సంస్థల్లో, విదేశాలలో మంచి అవకాశాలు ఉన్నాయని, ఈ కోర్సు పూర్తి చేసిన వారికి నూరు శాతం ఉద్యోగావకాశాలు ఉన్నాయని రజిత వెంకట్ అన్నారు. డి.ఈ.డీ స్పెషల్ ఎడ్యుకేషన్ లో కేవలం 35 సీట్లు మాత్రమే ఉంటాయని, మా కాలేజిలో చదివిన విద్యార్థులు ఇప్పటికే ప్రభుత్వ ప్రవేటు, పలు సంస్థల్లో ఉద్యోగాలు చేస్తున్నారని, ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాల్లో పదిమంది మా కాలేజి విద్యార్థులు ఎంపిక అయ్యారని

ఈ కోర్సు అప్లై చెయ్యడానికి జూన్ 14 వరకు మాత్రమే అవకాశం ఉందని, ఆసక్తి గల అభ్యర్థులు కాలేజిలో డైరెక్ట్ గా దరఖాస్తు చేసుకోవచ్చని మరిన్ని వివరాలు కొరకు 9154947771, 9100874698 ఫోన్ నెంబర్ల లో సంప్రదించాలని రజిత వెంకట్ తెలిపారు.

## అమ్మవారి తిరునాళ్ల మహోత్సవం ప్రారంభం

నందిగామ, మే 23, మేజర్ న్యూస్: మండలం లోని లింగాలపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ పేరంటాల అమ్మవారి తిరణాల మహోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి, ఆలయ ఈవో వై సీతారామయ్య పర్యవేక్షణ లో ఆలయ ఆసాధులు ఆధ్వర్యంలో అఖండ జ్యోతి,శ్రీ లక్ష్మీ పేరంటాల అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు విశేష అర్చనలు జరిగాయి, శ్రీ లక్ష్మీ పేరంటాల అమ్మవారి పుట్టినిల్లు అయినా పల్నాడు జిల్లా దుర్గి మండలం ధర్మవరం గ్రామానికి చెందిన దిగుమతి కుటుంబ సభ్యులు, మెట్టినిల్లు వారైనా లింగాలపాడు గ్రామానికి చెందిన



చిరుమామిళ్ల కుటుంబ సభ్యులు మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగాఅమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించారు.సార్వత్రిక ఎన్నికల నేపద్యంలో రాష్ట్రంలో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున తిరణాలుసందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏసీపీ రవి కిరణ్ ఆధ్వర్యంలో సీఐ హనిష్ ప్రత్యేకంగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించిన కేంద్ర బృందం

చల్లపల్లి, మేజర్ న్యూస్ మే 23 : చల్లపల్లి గ్రామ పంచాయతీ నిర్వహణలోని సంపద తయారీ కేంద్రాన్ని గురువారం కేంద్ర బృందం పరిశీలించింది. కేంద్ర ప్రభుత్వ సెక్రటేరియట్లోని ఐదుగురు అసిస్టెంట్ సెక్షన్ అధికారులతో కూడిన బృందం ఈ పర్యటనలో పాల్గొంది. గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలన, విధులు, పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ, సంపద తయారీ తదితర అంశాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదించే క్రమంలో నిర్దేశిత బృంద సభ్యులు చల్లపల్లిలో పర్యటించారు. స్వచ్ఛ చల్లపల్లి సహకారంతో నిర్మించిన సంపద తయారీ కేంద్రాన్ని, సంపద తయారీ విధానాలను పరిశీలించారు. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, కార్యదర్శి పివి. మాధవేంద్రరావులు బృంద సభ్యులకు గ్రామంలో చెత్త సేకరణ విధానం, విభజన, నాడెపు పిట్ల నిర్వహణ, వర్మి తయారీ విధానాలను తెలియచేశారు. స్వచ్ఛ చల్లపల్లి ఉద్యమం, సంపద తయారీ, చెత్త సేకరణకు వారు అందిస్తున్న సహకారాన్ని వివరించారు. చల్లపల్లి గ్రామంలోని సంపద తయారీ కేంద్రం నిర్వహణపై బృంద సభ్యులు సంతోషం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృంద సభ్యులు, కోఆర్డినేషన్ అధికారులు పాల్గొన్నారు

